

జులై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ : ఎస్పీ

మహబూబ్ నగర్ : జులై 1 నుండి 31 వరకు బాల కార్మికుల విముక్తి కోసం ఆపరేషన్ ముస్కాన్ 9 కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు బాల కార్మికుల విముక్తి గురించి లిఆపరేషన్ ముస్కాన్-9 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జులై 1వ తేది నుండి 31 జులై వరకు ఈ లిఆపరేషన్ ముస్కాన్-9 నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పేద ప్రజలు, వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చి చిన్నా చితక పనులు చేస్తున్న కార్మికులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారి పిల్లలను కూడా పనులకి పంపిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డిఎల్ఎస్ ఏ సంధ్యారాణి, డీఈఓ రవీందర్, సిడబ్ల్యూ సిచైర్మన్ నైముద్దీన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అల్తాఫ్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ కిషన్ నాయక్, ముస్కాన్ టీం లీడర్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మరియు ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇంచార్జ్ శైలజ పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 మంగళవారం 27 జూన్ 2023

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని బీబీనగర్ గ్రామ పంచాయతీకి చెందిన జటావత్ కమ్లి గారికి సీఎం సహాయ నిధి చెక్ ను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ "పట్ల ప్రభాకర్ రెడ్డి" గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, వార్డు మెంబర్ పాండు నాయక్ మరియు బిఆర్ఎస్ నాయకులు శ్రీను నాయక్ పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇల్లు నిర్మించాలి

- ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, అర్హత ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలి ప్రజాసంఘాల పోరాట వేదిక బస్సుయాత్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి స్థలం ఉన్నవారికి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాటట వేదిక బస్సు యాత్ర కన్వీనర్ ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా దగ్గరకు చేరుకున్న బస్సు యాత్రకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా మీసాల కురుమయ్య నాయకులు రాజు జాతకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఖాళీ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రోత్సహంతో అధికారులు రాష్ట్రంలో గుడిసెలు పీకేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించి గుడిసె వాసులందరికీ మనోధైర్యం కల్పించడానికి ఈ బస్సు యాత్ర బయలుదే రిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలిచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని తెలిపారు. స్థలం ఉన్న వారందరికీ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్ష



రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షాన్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అమరచింత పట్టణంలో సోమవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఇండ్లు, ఇల్లు స్థలాలు ఇండ్ల సాధనకై చేపట్టిన బస్సు యాత్ర జూన్ 18 నుండి 27 వరకు నిర్వహిస్తున్న బస్సు యాత్ర సోమవారం అమరచింత పట్టణానికి చేరింది.ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. దేశ స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేక ఇరుకు ఇండ్లలో ఉంటూ జీవన కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి,కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి ఇల్లు కల్పించాలని భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. తెలంగాణలో అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అలాగే సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షల రూపాయల సహాయాన్ని ఐదు లక్షలకు పెంచి పేదలందరికీ ఇవ్వాలని కోరారు.ఈ బస్సు యాత్ర బృందంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు , డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోటా రమేష్ , రాష్ట్ర నాయకులు జగ్గారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ తదితరులు బృందంలో ఉన్నారు.





నిర్బంధాలు ప్రజాఉద్యమాన్ని ఆపలేవు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇండ్లు ఇంటి స్థలాలను పేదలకు పంపిణీ చేయకపోతే... రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనిసీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య హెచ్చరించారు. సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బస్సు జాతా జిల్లా కేంద్రానికి వచ్చింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. 125 గజాల స్థలాన్ని పేదలు అడిగితే ఇవ్వని పాలకులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను బడానాయకులకు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బంధం ఆపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. గృహలక్ష్మి పేరుతో నిబంధనలు పెట్టి నిజమైన లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేర కుండా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒక్కో ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్రం 15 లక్షలు ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో డబల్ బెడ్ రూముల కోసం లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. గృహలక్ష్మి విధానం తెచ్చి పేదలకు మరింత బారం చేశారని ఆయన అన్నారు.సొంతింటి కోసం జాగాతో పాటు ఇళ్ల నిర్మాణంయ విషయంలో మరింత జాప్యం చేస్తే... రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగారెడ్డి కార్యదర్శి సాగర్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌రాములు, రాష్ట్ర నాయకులు ఆశన్న, జగదీష్,కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్కైలాబ్ ,జిల్లా కార్యదర్శి కురుమయ్య , డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, భరత్, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం.

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

విద్యారంగ పేద విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వము ఘోరంగా విఫలం అయ్యిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆరోపించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో విద్యారంగా సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున వేలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందిస్తామని చెప్పి గొప్పగా ప్రకటించిన ఇప్పటికీ తెలంగాణ జిల్లాలో యూనిఫామ్ రాలేదన్నారు. తెలంగాణ విద్యాదినోత్సవానికి కూడా పాత బట్టలతోనే విద్యార్థులు పాల్గొన్నారు తెలిపారు.రెండు జతలు యూనిఫామ్ ఇస్తామన్నా ఇప్పటికీ అందలేదన్నారు.. ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో 100శాతం పాఠ్యపుస్తకాలు ఇచ్చాం అని చెప్పినా ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో, ఉర్దూ మీడియం,ఇతర జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఆయా మీడియం పాఠ్యపుస్తకాలు ఇంకా అందలేదని గుర్తు చేశారు. ఇంటర్ కళాశాలలో,కెజిబివిలు, గురుకులాలు ఒక్కపుస్తకం కూడా ముద్రించి కళాశాలలకు రాలేదన్నారు. పాఠ్యపుస్తకాలు లేకుండా పేద విద్యార్థుల చదువులు ఎలా సాగుతాయని ప్రశ్నించారు.. 24, వేల టీచర్ పోస్టులు, 12000 వేల లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని గుర్తు చేశారు. గురుకులాలు, హస్టల్స్ నిధులు లేక నాణ్యమైన భోజనం అందడం లేదని, ,త్రాగునీరు, మరుగుదొడ్లు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాల, ఇంటర్ కళాశాల ఫీజులు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బి.సి వసతిగృహాలకు ఆన్ లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరిపే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని పాత పద్ధతిలో ప్రవేశాలు నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి,తెలుసుకోవడానికి కనీసం ఇప్పటి వరకు ముఖ్యమంత్రి కానీ, విద్యాశాఖ మంత్రి కానీ ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించలేదు. దీనికి బట్టి అర్థం అవుతోంది ఎంత చిత్తశుద్ధి విద్యారంగంపై ఉందో అని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ చౌరస్తాలో ధర్నా నుంచి అనంతరం కలెక్టర్ గారికి ఇచ్చామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు ఈశ్వర్, రాధిక, నందు, మణికంఠ, శ్రీనాథ్, సాయి, రమాదేవి ,బాలకృష్ణ, దస్తప్ప, పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సమ్మె నోటీస్ అందజేత

బాలానగర్ : జులై 5వ తేదీ నుండి పంచాయతీ కార్మికులు విధులకు హాజరుకామని సమ్మె నోటీసును సోమవారం పంచాయతీ కార్యదర్శికి అందజేశారు తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని కరోనా అప్పటి నుంచి అనేక ఇబ్బందులు పడుతూ ప్రతి శుక్రవారం సంత చెత్త తీయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెకు నిర్వహించడం జరుగుతుందని. మహబూబ్నగర్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ ఉన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ - మిడ్జిల్

వార్త కవరేజ్ కి వెళ్ళిన ముదిరాజ్ జర్నలిస్టును అకారణంగా కులం పేరుతో దూషిస్తూ దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్ట్ బండి అజయ్ కుమార్ ముదిరాజ్ ను కిడ్నాప్ చేసి దాడి చేసిన పాడి కౌశిక్ రెడ్డి మరియు అతని అనుచరులపై కిడ్నాప్ కేసు మరియు హత్య ప్రయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిడ్జిల్ మండల్ ముదిరాజ్ సంఘం నాయకులు రాగుల రమేష్ ముదిరాజ్, పల్లె తిరుపతి, ఎడ్ల శంకర్, నరసింహ , జంగయ్య, రవి, బీమయ, చెన్నయ, ప్రశాంత్, నరేష్,పాండు, రాఘవేందర్, రాజు, గణేశ్, అరవిందు, ముదిరాజ్ లు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ కౌశికి రెడ్డి దిష్టిబొమ్మ దానం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మహమ్మదాబాద్: ఓ న్యూస్ ఛానల్ కెమెరామెన్ అజయ్ ముదిరాజ్ ను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టి ముదిరాజ్ కులాన్ని అసభ్య పాదజాలంతో దూషించినందుకు సోమవారం మహమ్మదాబాద్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహబూబ్నగర్ తాండూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జట్టి నర్సింలు,ఎంపీటీసీ గుళ్ళ చెన్నయ్య లు మాట్లాడుతూ. జర్నలిస్టుని బండి అజయ్ ముదిరాజ్ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి ముదిరాజ్ కులం పై అనుచిత వాక్యాలు చేయడం సరి అయినది కాదు, ఇష్టం వచ్చిన బూతులతో తిట్టడాని తీవ్రంగా ఖండించడంతోపాటు రాష్ట్ర ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మహమ్మదాబాద్ ఉప సర్పంచ్ అశోక్,చెన్నేలి కేశవులు, చింతచింది కేశవులు,గుళ్ళు శ్రీను, సందొళ్ళ భీమయ్య,చౌదరి నారాయణ,పిట్ల దస్తయ్య, బెస్త వెంకటేష్ తదితరులు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బైకుల అంతరాష్ట్ర దొంగ అరెస్ట్ : ఎస్పీ

మహబూబ్ నగర్ : విలాస జీవితానికి అలవాటు పడి బైకుల దొంగలించి విక్రయించే అంతరాష్ట్ర దొంగ పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆ దొంగను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 బైకులు 1 ఆటో దొంగతనం చేసిన దొంగని పట్టుకున్న రాజాపూర్ పోలీసులు నిఘా పెట్టి సోమవారం ఉదయం 44వ జాతీయ రహదారిపై అనుమానాస్పందంగా స్కూటీపై హైదరాబాద్ వైపు వెళుతున్న అతని పట్టుకుని విచారించగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి అని తెలిపారు. తన పేరు తాయి ప్రశాంత్ కుమార్ తండి రమేష్, వయస్సు: 36 సం//లు, కులం: -మాదిగ, వృత్తి: ఆటో డ్రైవరు మరియు కూలీ విద్యానగర్ కాలనీ, సూర్యాపేట్ జిల్లా, ప్రస్తుతం లక్ష్మినగర్ కాలనీ, మహబూబ్ నగర్ పట్టణంలో నివాసం ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు., అతను సూర్యాపేట్ లో ఆటో నడిపే క్రమంలో సుభద్ర తో అతనికి పరిచయం తెలుసుకున్న తన భార్య వారి ఇద్దరు పిల్లలను చెరువులో దొబ్బి తాను దూకగా, ఇద్దరు పిల్లలు చనిపోయినట్లు ఎస్పీ తెలిపారు. ఆమె బ్రతికిందని, ఆ ఆ కేసు విషయంలో ఆమె జైలుకు వెళ్లిందన్నారు., కొద్దిరోజుల తర్వాత సుభద్రతో కలిసి మహబూబ్ నగర్ కు వచ్చి, చిన్న చిన్న పనులు చేస్తే వచ్చే డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడం మొదలు పెట్టారని తెలిపారు. జడ్చర్ల పట్టణంలో ఒక బైకు శాంతినగర్ పట్టణంలో రెండు బైకులు ఈ మహిత్ నగర్ హైదరాబాద్ లో ఒక్కొక్క బైక్ చొప్పున పోలీస్ స్టేషన్లో కేసులో నమోదు అయినట్లు వెల్లడించారు. సూర్యాపేట జిల్లాలో ఒక ఆటో దొంగిలించినట్టు కేసు నమోదయిందన్నారు..ఈ విలేకరుల సమావేశంలో అదనపుర్ ఎస్పీ రాములు, డిఎస్పీ లక్ష్మణ్, జడ్చర్ల రురల్ సీఐ, జములప్ప,ఇన్పెక్టర్ అహ్మద్, రాజాపూర్ ఎసై వెంకట్ రెడ్డి, రాజాపూర్ సిబ్బంది,పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో పట్టణంలో అభివృద్ధి పరుగులు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు పురపాలక పరిధిలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ క్రీడా పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ చొరవతో మహబూబ్నగర్ పురపాలికను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని మహబూబ్నగర్ పురపాలక చైర్మన్ కేసి నరసింహులు పేర్కొన్నారు. సోమవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని సమావేశ మందిరంలో అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహులు మాట్లాడుతూ స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృషితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలాగే ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.పట్టణంలో ఈపాటికే చౌరస్తాలా సుందరీకరణ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే మినీ ట్యాంక్ బండ్, శిల్పారామం పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. వర్షా కాల్లాన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల్లోకి మురికి నీళ్ల వెళ్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకునే విధంగా నాళాలను పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి ఇబ్బందులు కలవకుండా 15 మంది సిబ్బందిని ప్రత్యేకంగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పట్టణం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. పట్టణంలో రహదారుల విస్తీరన, అప్పన్నపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ చూడ చక్కటి బైపాస్, కెసిఆర్ ఎకో పార్క్ నిర్మించుకున్నామని వివరించారు.అనంతరం పలు కాలనీలకు చెందిన కౌన్సిలర్లు తమ తమ కాలనీలలో నెలకొన్న సమస్యల గురించి సభా దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మిషన్ భగీరథ నీరు, వీధి దీపాలు, వీధి కుక్కల బెడద, పారిశుద్ధ్యం గురించి కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన చైర్మన్, కమిషనర్, సంబంధిత అధికారులు త్వరలోనే ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా కాలనీలలో వరద నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంలో పించకుండా దోమల మందు స్ప్రే చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, నాలాలపై అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై చర్యలు చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. బీజేపీ పార్టీకి చెందిన కౌన్సిలర్లు అంజయ్య, రామాంజనే యులు మాట్లాడుతూ తమ తమ వార్డులలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా అధికార పార్టీ కార్యక్రమాలకు మున్సిపల్ నిధులు వాడకం గురించి రసబసా చేశారు. అంతేకాక ఫర్నిచర్ ఇతర కార్యక్రమాలకు అదనంగా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, వైస్ చైర్మన్ గణేష్, ఆయా అవార్డుల కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాడుతాం

నవ తెలంగాణ- జడ్చర్ల

మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏ.రాములు అన్నారు. సోమవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రేషన్ కార్డులు. పెన్షన్లు. గృహలక్ష్మి పథకానికి పరిహారం, డబుల్ బెడ్రూంలు, భూ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రజా సమస్యలపై గత వారం రోజుల నుండి జడ్చర్ల పట్టణ వార్డులలో ఎర్ర సత్యం కాలనీ, పాత బజార్,సంజీవయ్య కాలనీ, ఫకీర్ నగర్, నాగ సాల ,గ్రామాలు కిష్టం పల్లి, చర్లపల్లి, తంగెళ్లపల్లి, గంగాపూర్, మల్లె బోయినపల్లి గ్రామాలలో ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పేరుకు పోయాయని అన్నారు.ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక, ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై జూన్ 3న కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం లబ్ధిదారుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఇచ్చారు. . ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకురాలు జి లక్ష్మీదేవి, సిఐటియు జిల్లా కోశాధికారి వాసియా బేగం. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి సాయిలు. హవాజ్ నాయకులు ఎండి మున్నా. సుందరమ్మ. శివకుమార్. తిరుపతయ్య. ఆంజనేయులు. బాలమణి. మణెమ్మ. బాలయ్య. నర్సింలు. రామచంద్రయ్య. పరశురాం. మహేష్ పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా.



ఆసరా పెన్షన్స్, ఖాళీగా ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు సోమవారంమూడు గంటలసేపు ధర్నా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి హమీద్, కెవిపిఎస్ మండల కార్యదర్శి శంకర్, ప్రజా సంఘాల నాయకులు వీరేశం, మహేందర్, వంశి, శ్రీకాంత్, తో పాటు వివిధ గ్రామాల మహిళలు, పేదలు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది..

హన్వాడ : రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రాలలో ఇచ్చిన పిలుపులో భాగంగా హన్వాడ మండల కేంద్రంలో సిఐటియు కేవీపీఎస్ ఏ ఐఏడబ్ల్యూ ఏఐకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో పేదల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య కె వి పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏం రాములు హాజరై మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రుణమాఫీ చేయాలని పలుమార్లు డిమాండ్ చేసిన నేటికి చేయలేదని మండిపడ్డారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ బక్క శ్రీనివాసులకు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు వివిధ సంఘాల నాయకులు రేఖమయ్య రమణయ్య గోపాల్ మొగులయ్య పద్మమ్మ పాల్గొన్నారు

భూత్పూర్ : ప్రజా సంఘాలు- సిఐటియు, ఏఐకెఎస్,ఏఐఏడబ్ల్యూ, ఏఐడి డబ్ల్యుఏ, కెవిపిఎస్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భూత్పూర్ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రజల సమస్యలపై పెద్ద ఎత్తున ధర్నా చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్, మండలం అధ్యక్ష కార్యదర్శులు ఏ. మైబు,జి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి, స్థలం ఉన్నవారికి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న మాట్లాడుతూ పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు, మహిళా సంఘం నాయకురాలు అనురాధ,సి డబ్ల్యూ సి అమాలి యూనియన్ నాయకులు కేశన్న, భగవంతు, కృష్ణయ్య, బజారి హమాలిస్ యూనియన్ నాయకులు నాగరాజు, రైల్వే అమాలి యూనియన్ నాయకులు యాదగిరి, వెంకటేశు, ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం టౌన్ అధ్యక్షుడు వెంకటయ్య,బాలరాజు, సంగీత,లక్ష్మి, కృష్ణవేణి, ప్లంబర్ సైన్ పెయింటర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తొందరపడి విత్తనాలు సాగు చేయరాదు

బాలానగర్ : ఈ సంవత్సరం వర్షాలు కాస్త ఆలస్యం అవుతున్నప్పటికీ భూమి నిండాపదనులోనే విత్తనాలు సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నవతెలంగాణ తో మాట్లాడుతూ జూలై 10 తర్వాత మొక్కజొన్నలు. పత్తి. కంది పంటలను సాగు చేయాలని అన్నారు.బాలానగర్ మండలంలో వ్యవసాయ బోర్లు 4319 బోర్లు ఉన్నాయని బోరుబావుల కింద రైతులు ఎక్కువగా సేద్యం చేస్తున్నారని ఆయన అన్నారు. రబీలో వ్యవసాయ సాధన కింద 9500 మంది రైతులు పంటలు పండించారని తెలిపారు. పండ్లతోటలు 4500 మంది రైతులు ఉన్నారని కూరగాయల రైతులు 3800 మంది రైతులు తమ తమ పొలాలలో పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు రసీదు తప్పనిసరిగా దుకాణం యజమానుల ద్వారా తీసుకోవాలని కోరారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వాసుపత్రుల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయిస్తున్నారని పేద ప్రజల ఆరోగ్యం కోసం గ్రామీణ ప్రాంతాలలో సబ్ సెంటర్లలను ఏర్పాటు చేశామని . ఎంపీపీ సుదర్శన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ సుదర్శన్ అధ్యక్షతన జన ఆరోగ్య కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలని పలు తీర్మానాలు చేయడం జరిగింది కాయకల్పచికిత్సలో ఎంపిక కావడం సంతోషకరన్నారు. గతంలోప్రభుత్వ దవాఖానల్లో సరైన వసతులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారు కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కెసిఆర్ రు దవాఖానల అభివృద్ధి కోసం ఎన్నో నిధులను మంజూరు చేయడన్నారు. మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరమ్మత్తుల నిమిత్తం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో దాదాపు 20లక్షల నిధులు మంజూరు చేసి పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లను అందజేశారు. ఆశ వర్కర్ల కు చీరాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగా రెడ్డి, చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి, సర్పంచ్‌లు రాధిక వెంకట్ రెడ్డి, నారాయణ్‌రెడ్డి డాక్టర్లు మనుప్రియ, కృష్ణకుమార్ సిబ్బంది దేవయ్య,జంగయ్య ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం విరమించం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులు స్వీపర్లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు పోరాటం విరమించబోమని స్కూల్ స్వీపర్ల సంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం ధర్నా చౌలో నిరావధిక నిరాహార దీక్షలు చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షులు జి ఘట్టం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్,జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, ఎస్ఎస్ఐ నాయకులు భరత్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్ఎం ఖలీల్ మాట్లాడుతూ నెలకు 1623 రూపాయలు, 4 వేల రూపాయలు వేతనంతో స్వీపర్ ల చేత తెలంగాణ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. ఆంధ్ర పాలకులు తెలంగాణ స్వీపర్లకు న్యాయం చేయరని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో స్వీపర్ లు పాల్గొన్నారు. స్వీపర్లు చేసిన ప్రతి సభలలోనూ జూపల్లి కృష్ణారావు ఈటెల రాజేందర్ వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. స్వీపర్ లో న్యాయమైన డిమాండ్లు తెలంగాణ రాష్ట్రంలో పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. వాళ్ల మంత్రులుగా పరిపాలించారు తప్పితే స్వీపర్ల సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వెలిసించారు. వీరి సమస్యలు పరిష్కరించకుంటే చీపుర్లు తీసుకొని ఇల్లు ఇల్లు తిరిగి తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ చనిపోయిన స్వీపర్ల స్థానంలో వాళ్ల వారసులకు ఉద్యోగాలు లేకపోవడం హేయమైన చర్య గా అభి వర్ణించారు. 61 సంవత్సరాలు నిండిన వారిని ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు.జీ. గట్టన్న మాట్లాడుతూస్వీపర్లకు నెలకు 27 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని చేస్తున్న స్వీపర్లందరిని బేషరుతుగా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ల సంఘం నాయకులు బాలా గౌడ్, చంద్రాయుడు, మూర్తుజా,మన్యం, జయమ్మ, వెంకటమ్మ, శోభ రాణి, ఆంజనేయులు, రత్న మాల, వెంకట గౌడు, నరసింహ, యాదగిరి గౌడ్, బందన్నా, సాదిక్, అంజి, రాములు, మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి వందలాది మంది స్కూల్ స్వీపర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నేటి ప్రజావాణికి 89 ఫిర్యాదులు ఆర్డీవో పద్మావతి

వనపర్తి : సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు వచ్చాయని ఆర్డీవో పద్మావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల కారణంగా రెండు వారాలు రద్దు అనంతరం నేడు తిరిగి యదావిధిగా ఫిర్యాదులు స్వీకరించారు. డి.ఆర్.డి. ఒ నర్సింహులు, భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం వచ్చిన ఫిర్యాదులలో 38 రెవెన్యూ కు సంబంధించి, 51 ఇతర శాఖల ఫిర్యాదులు వచ్చాయన్నారు. వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు రక్షణ కల్పించాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

వీపనగండ్ల : స్వతంత్ర మహిళా జర్నలిస్టు తులసీచందుకు మతోన్మాద శక్తుల బెధిరింపుల నుంచి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ.. ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం వీపనగండ్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ ఐ, చంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల కార్యదర్శి మురళి మాట్లాడుతూ మతోన్మాద దేశంలో శాంతి, మతసామరస్యాలను పెంపొందించాలని దృఢ సంకల్పం తో నిత్యం సామాజిక మధ్యలలో విశ్లేషిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తున్న మహిళ జర్నలిస్ట్ తులసి చందుపై మతోన్మాద శక్తులు దాడి చేస్తామని బెధి రింపులకు గురిచేయడం ముమ్మాటికీ అప్రజాస్వామ్యమిక చర్య అని అన్నారు. నిజాన్ని నిర్భయంగా విశ్లేషిస్తున్న మేధావులను హత్యలు చేసిన మతోన్మాద గుండాలు నేడు తులసి చెందిన హత్య చేస్తామంటూ బెదిరిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు తులసి చెందకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ఆశన్న , రాముడు, మండల రైతు సంఘం నాయకులు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది • కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించి కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలో ఫీజులో నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలో అందించారు. ఆందోళన సందర్భంగా ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పెండింగ్ పాఠ్యపుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు-మనబడి పథకం కింద చేర్చాలన్నారు. బీసీ వసతి గృహ ప్రవేశాలకు ఆన్లైన్ పద్ధతిని రద్దు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. అన్ని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ చిన్నంబావి, రేవల్లి, మదనాపురం,అమరచింత మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యుగంధర్, కుమార్, ఈశ్వర్, మహేష్ పాల్గొన్నారు.





రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

కొత్తకోట : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మదానపురం మండలాల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొత్తకోట చౌరస్తాలో ధర్నా నిర్వహించి తాహసీల్దార్ బాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెన్షనర్ల నుంచి కమ్యూనికేషన్ ద్వారా పొందిన మొత్తంను 15 సంవత్సరాల 180 వాయిదాల వరకు మినహా యిస్తూ ఇది చాలా కాలం క్రితమే చేయబడిన లెక్కల ప్రకారం మినహా యిస్తున్నారని, ప్రస్తుత వడ్డీరేట్లు ద్రవ్యోల్బణం జీవనవ్యాయం తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని అట్టి రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. రెండవ పీఆర్సీ నియమించి 1.7. 2003 నుండి అమలుపరుస్తూ ఐ.ఆర్ చెల్లించాలని కోరారు. పెండింగులో ఉన్న 2 డిఆర్ లు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. నెలల తరబడి ఇ కుబేరులో పెండింగులో ఉన్న బిల్లులను వెంట వెంటనే చెల్లించాలని ప్రతినెల మొదటి తేదీన పెన్షన్లు చెల్లించాలని కోరారు. 398 రూపాయల క్రింద నియామకాలు జరిగిన స్పెషల్ ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం లో 85% పెన్షనర్లు సభ్యులుగా ఉన్నందున మా సంఘానికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని అ న్నారు. జీవన వ్యయం విపరీతంగా పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల కనిష్ట పెన్షన్ 30వేలగా నిర్ణయించలని కోరారు. ఇతర సమస్యలపై పెన్షనర్ల సంఘంతో ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మాదన్న, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు వెంగల్ రెడ్డి, లక్ష్మయ్య, కలమ్మ, రామకృష్ణ, హనీఫ్, కురుమన్న, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు

వీపనగండ్ల : నర్సరీలలో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదని ఎంపీడీవో కథలప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలన్నారు. మొక్కలలో పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలను తొలగించాలన్నారు. అనంతరం వీపనగండ్ల గ్రామంలో ఏపీడీ సుల్తాన్, ఎంపీడీవో కథలప్ప సర్పంచ్ నరసింహారెడ్డి కమ్యూనిటీ సోఫిట్స్ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంగి నేనీ పల్లి సర్పంచ్ మౌలాలీ, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, వీపనగండ్ల పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ , టీ ఏ, రాజశేఖర్ ఎఫ్ ఏ, బాలకృష్ణ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం కారణంగా.. నిండు ప్రాణం బలి

ఆత్మకూరు : మదనాపురం మండలం కరివేర తండాకు చెందిన భాస్కర్ నాయక్(45) తండాలోని తన సొంత అడవి దగ్గర కరెంటు తీగలు తీసి వేస్తున్న క్రమంలో విద్యుదాఘాతంతో చనిపోయినట్లు సర్పంచ్ అనిత రామచంద్రనాయక్ తెలిపారు. భాస్కర్ నాయక్‌కి ఇద్దరు ఆడపిల్లలు ఇద్దరు మగ పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే కరెంట్ తీగలకు ఒక ప్రదేశంలో తీగలు తేలడంతో కరెంటు విద్యుత్ తాకినట్లు అట్టి విషయం భాస్కర్ నాయక్ గ్రహించలేకపోయాడని పేర్కొన్నారు. పేద కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. భార్య ఫిర్యాదు మేరకు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

వాల్మీకి భవనానికి నిధులు మంజూరు

కొత్తకోట : కొత్తకోట మండలంలోని పాలెం గ్రామంలోని వాల్మీకి భవనానికి రూ 2లక్షల 50వేలు నిధులు మంజూరు అయ్యాయని జెడ్పీ వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్ అన్నారు.సోమవారం పాలెం గ్రామ వాల్మీకీలకు ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, పాలెం సర్పంచ్ రాధా రామ కృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ గాలేన్న, ఎంపీటీసీ మైబు, వాల్మీకి సంఘ నాయకులు లక్ష్మినారాయణ, సత్యనారాయణ, రాజు, వెంకటేష్, గట్టు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించేవరకు ఉద్యమించాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్

పానగల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, గిరిజనులకు గిరిజన బంధుతో పాటు మౌలిక వసతులు కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. సోమవారం పానగల్ మండల తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ , వృత్తిదారుల సంగం రాష్ట్ర నాయకులు జీ. దేవేందర్ , కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ మాట్లాడుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సర్వే ఆధారంగా ఇండ్లు లేని నిరుపేదలు 200 0మంది, పింఛను లేని నిరుపేదలు 750, రేషన్ కార్డు 2000 ఇళ్ల స్థలాలు తో పాటు 2 72 ఎకరాలకు పోడు భూముల రైతులకు పట్టా ఇవ్వాలని సర్వే నివేదికలో తేలిందన్నారు. అంశాల పైన ఇచ్చిన దరఖాస్తులపై అధికారులు పరిశీలన చేసి అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే నెలలో జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపడ్తున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాము, మండల నాయకులు వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే వెంకటయ్య, రైతు సంఘం నాయకులు జములయ్య , భీమయ్య ఇతరులు పాల్గొన్నారు.

గిరిజనబంధు వర్తింపజేయాలి

- ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన గిరిజనులు
- సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు
- జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్

పానగల్ : రాష్ట్ర ప్రభుత్వం గిరిజలకిచ్చిన హామీని అమలు చేయాలని, గిరిజన బంధు వర్తింపజేయాలని, కార్పొరేషన్ ద్వారా ఎంపికైన రుణాలను విడుదల చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి ఎంపీడీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి తెలంగాణ వనపర్తి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పలు హామీలు ఇవ్వడం జరిగినదని, ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన గిచ్చిన హామీలు అమలు చేయకపోవడం వలన గిరిజనులు అన్ని రకాలుగా మోసపోతున్నారన్నారు.గిరిజన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జులై మొదటి వారంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ , గిరిజన సంఘాల నాయకులు సోమ్లా నాయక్, బాబు నాయక్ చిట్టెమ్మ దూరన్న, కిషన్ నాయక్ , కిషన్, హేమనాథ్ నాయక్ , శంకర్ నాయక్ , ఆరు బాలు నాయక్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట పాత పల్లి గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ - వనపర్తి

మూడు సంవత్సరాల నుంచి నత్త నడకన నాణ్యత లేకుండా నిర్మాణం అవుతున్న డబల్ బెడ్రూంల లబ్దిదారులైన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి దళితులు సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, గ్రామస్తులు మాట్లాడారు. తరతరాల నుంచి నివాసం ఉండడానికి ఇండ్లు లేక పూరి గుడిసెల్లో, చెట్ల నీడలోనే నివాసం ఉంటున్నామని, అనేక దఫాలుగా ఆందోళనలు చేయగా ప్రభుత్వము 50 డబల్ బెడ్ రూములు మంజూరు వేశారని చెప్పారు. మూడు సంవత్సరాల క్రితం మంజూరైన ఈ డబల్ బెడ్ రూములను కాంట్రాక్టర్ అయినా షణ్ముఖి మూడు సంవత్సరాల నుంచి నాణ్యత లేకుండా ఇప్పటికీ బెస్తు లేవలే నిర్మాణం చేసి ఉండి మమ్ములను ఇంకా పాత గుడిసెల్లోనే నివాసం ఉండేటట్టుగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని, డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి ఇవ్వాలని ధర్నా చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో ఉన్నత అధికారులకు కాంట్రాక్టర్ షణ్ముఖిపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని చిన్న కిష్టయ్య, బత్తిని రాములు, అనకొండ హుస్సేన్, బాల కిష్టయ్య ఆనకొండ ఎల్లమ్మ, బత్తిని మరియమ్మ, ఎనుముల లలితమ్మ, బత్తిని చెన్నమ్మ ఎనుముల రాజు, బత్తిని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

• జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు • కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా



వనపర్తి : మున్సిపల్ కేంద్రాల్లో పని చేస్తున్న పర్మినెంట్ కానీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మర్రికుంట పాలకేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాల యం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ మోహన్కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ లో జిల్లా కేంద్రంలో ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న ఏరియాస్ వెంటనే ఇవ్వాలని కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ఇవ్వాలని ఎనిమిది గంటల పనిదినం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యత ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, ప్లాట్లు ఉన్న వారందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. వయసు మీరిన వారని తొలగిస్తే వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని, ప్రమాదంలో కార్మికుడు మరణిస్తే 25 లక్షలు ప్రమాద బీమా వర్తింపచేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని, పై చదువుల కొరకు ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, జిల్లా నాయకులు గడ్డం కుర్మయ్య, బాలు, సురేందర్, యాదగిరి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రాములు భగవంతు రాజు ఆనందరాజు వెంకటమ్మ శంకరయ్య కృష్ణ కూర్మన్న సరళ లక్ష్మి పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం బీఎస్పీ తోనే సాధ్యం

• రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



పెద్దమందడి : బహుజన రాజాధికారం బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఎస్పీ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర భరోసా యాత్ర సోమవారం పెద్దమందడి మండలంలోని, మద్దిగట్ల,అల్వాల, గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణలో 4 కోట్ల ప్రజల జీవితాలను మార్చే సత్తా బహుజన సమాజ్ పార్టీకే ఉందని అన్నారు. రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారమే పరమావధిగా తెలంగాణ రాష్ట్రమంతా తిరుగుతున్నామని అన్నారు. ఓట్లు బడుగులవి రాజ్యాధికారం దొరలవి అన్న చందంగా కాకుండా మన ఓట్లు మనమే వేసుకొని రాజ్యాధికారం చేపట్టాలని సూచించారు. బహుజన సమాజ్ పార్టీ చిహ్నమైన జెండాలో ఏనుగు గుర్తుతో పాటు నలుగురు మహనీయుల ఫోటోలు ఉన్నాయని వారి చరిత్రలను ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని యువతకు పిలుపునిచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మనమంతా నోట్లకు అమ్ముడు పోకుండా మన ఓట్లు మనమే వేసుకుంటే తప్పకుండా అధికారం చేపట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులునాగనమోని చెన్నరాములు, మన్యం పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలపై అలసత్వం వద్దు : కలెక్టర్

కందనూలు : ప్రజావాణి సమస్యలపై అలసత్వం వహించొద్దని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి సమస్యా పరిష్కారమయ్యేలా చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, అర్జీదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజావాణిలో 284 ఫిర్యాదులు అందాయని, అందులో రెవెన్యూ శాఖ ధరణికి సంబంధించి 242, జిల్లా పంచాయతీ కార్యాలయం, నాగర్ కర్నూలు మున్సిపాలిటీ, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖలు డీఈఓ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖల కార్యాలయాలకు చెందినవి 42 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ధరణి ఫిర్యాదుల్లో అన్ని సక్రమంగా ఉన్న ఫిర్యాదులను ఆయన నేరుగా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడి డీఆర్డిఏ నర్సింగ్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో 10 ఫిర్యాదులు

నవతెలంగాణ- కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తమ గ్రామానికి అతి సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా విద్యుత్ పీడర్ ఏర్పాటు చేయడం లేదని వెంటనే ఏర్పాటు చేసేలా జోక్యం చేసుకోవాలని గ్రామానికి చెందిన యువకులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తిమ్మాజీపేట మండలం కోడిపర్తి గ్రామానికి ప్రత్యేక విద్యుత్ ఫీడర్ సరఫరా కోసం ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన యువకులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కొడుపర్తి గ్రామం నుండి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్లిన యువకులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రత్యేక ఫీడర్ సమస్యపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. కొడ్ పర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తమ గ్రామం తరపున ఉచితంగా స్థలం ఇచ్చారని అయితే విద్యుత్ సరఫరాలో ప్రతిరోజు కలుగుతున్న విద్యుత్ అంతరాన్ని తొలగించేందుకు కూతవేటు దూరంలో ఉన్న తమ గ్రామానికి ప్రత్యేక పీడరు ఏర్పాటు చేయాలని యువకులు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజలు గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ప్రత్యేక పీడారు ఏర్పాటు చేయాలని కోరుతున్న స్థానిక విద్యుత్ అధికారులు తమ గోడు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా లో కలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించాలని యువకులు కోరారు. కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన వారిలో అశోక్ రెడ్డి మల్లేష్ ఉన్నారు.

పుస్తక పఠనం .. జ్ఞానాభివృద్ధికి మార్గం

నవతెలంగాణ -కందనూలు

పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, పద సంపద పెరుగుతుందని, విద్యార్థుల వ్యక్తిత్వాలు, సమాజం, వివిధ అంశాల పట్ల అవగాహన వస్తుందని నాగర్ కర్నూల్ డిఈఓ గోవిందరాజులు అన్నారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను డిఈవో గోవిందరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న 6,7,8వ తరగతుల విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో పుస్తక పఠనం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పుస్తకాలు బాగా చదివే విద్యార్థులు అన్ని సబ్జెక్టులను బాగా అర్థం చేసుకోగలరన్నారు. అందుకు విద్యార్థులు ప్రతి రోజు పుస్తకాలను చదివే అలవాటుగా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కూరగాయలతో మిక్సీడ్ కర్రీని వారంలో మూడు రోజులు గుడ్లు పెట్టాలని,మంచి రుచికరంగా అందించాలని,సూచించారు.

తిమ్మాజీపేట : నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలో పఠనోత్సవం(రీడింగ్) కార్యక్రమం నిర్వహించినట్లు మండల విద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బోయగేరిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పఠనోత్సవం కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో రీడింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర విద్యా శాఖ ఈనెల 26 నుంచి జులై చివరి వరకు ఈ పఠనోత్సవం కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయించిందని ప్రతి పాఠశాలలోని 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ లను చదవడం కోసం ప్రతి రోజు ఒక పీరియడ్ ను కేవలం రీడింగ్ కోసం కేటాయించాలని ఎంఈఓ శ్రీనివాసులు సూచించారు. అన్ని పాఠశాలల్లో ఈ ప్రోగ్రామ్ ను ఉపాధ్యాయులు అందరూ సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి శ్రీనివాస్ గీత విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బకెట్లో పడి బాలుడు మృతి

నవతెలంగాణ - బిజినేపల్లి

ప్రమాదవశాత్తు ఇంటి ఆరు బయట ఆడుకుంటూ వెళ్తూ ఇంటి ముందల ఉన్న బకెట్లో పడి సంవత్సరం బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం బిజినపల్లిలో చోటుచేసుకుంది . కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బిజినపల్లి గ్రామానికి చెందిన మిద్దె కృష్ణయ్య , రేణుక అనే దంపతులకు సంవత్సర కాలం క్రితం బాలుడు జన్మించాడు . ఆ బాలుడికి భరత్ అనే పేరును పెట్టుకున్నారు . కానీ అల్లారు ముద్దుగా పెంచుకున్న సంవత్సర బాలుడు భరత్ ఆడుకుంటూ ఇంటి బయట నీటితో ఉన్న బకెట్లో పడి చనిపోయినట్లు తెలిపారు. ఇంటి పనులు చేసుకుంటున్న కుటుంబ సభ్యులు ఆరుబయట తమ కుమారుడు ఆడుకుంటున్నాడని అనుకోని కొంతసేపటి తర్వాత బయటికి వచ్చి చూసేసరికి బకెట్లో పడి ఉన్న బాలుని చూసి కన్నీరు మున్నీరు అయ్యారు .

కాలేజీకి నూతన భవనాన్ని నిర్మించాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీం మాదిగ సోమవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఉన్న భవనం చాలా సంవత్సరాల క్రితం నిర్మించి ఉండటం వల్ల శిథిలావస్తకు చేరి పెచ్చులు ఊడుతుందని, భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితులలో విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని కూలగొట్టి అదే స్థానంలో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.

అంజనేయులు యాదవ్ కు సన్మానం..

నవతెలంగాణ - వెల్దండ

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుడ్డు ఆంజనేయులు యాదవ్ ను బిఆర్ఎస్ నాయకులు , వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో ఆంజనేయులు యాదవ్‌కు శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమం లోయాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజు యాదవ్ , రమేష్, రవి ,మల్లేష్ ,కుమార్ ఉన్నారు.

మోడీ పాలనలో దేశం సురక్షితం : మంత్రి

నవతెలంగాణ - మహబూబ్ నగర్

ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం సురక్షితంగా ఉందని కేంద్రం భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే అన్నారు సోమవారం పాలమూరు గ్రామీణ మండలం కోడూరు గ్రామంలో మండల అధ్యక్షుడు రాజు గౌడ్, కోడూరు ఎంపీటీసీ ఆధ్వర్యంలో కేంద్ర పథకాల లబ్ధిదారుల సమావేశం ఏర్పాటు చేశారు. జనసంపర్క అభియాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత దేశ రక్షణ కోసం పని చేస్తున్న మన సైనికులకు అధునాతన ఆయుధాలను ఇచ్చి వెన్నుదన్నుగా నిలిచారన్నారు కాంగ్రెస్ పాలనలో కాశ్మీర్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాడులు జరిగేవని ఉగ్రదాడుల్లో మన సైనికులను తలలు నరికి పాకిస్తాన్ నుంచి ముండాలను పంపించేవారని ఆవేదన వ్యక్తం చేశారు అలాంటిది నేడు పాకిస్తాన్ మన ఆర్మీ పై దాడి చేస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి దాడి చేసిన మన సైనికుడు అభినందనలు అక్కటి ఆర్మీ నుంచి భారతదేశానికి సురక్షితంగా తీసుకురావడం జరిగిందన్నారు అదే కాంగ్రెస్ సమయంలో అయితే చిదంబరం లేఖలు రాసి సరిపెట్టుకునేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి. చంద్రశేఖర్ .సీనియర్ నాయకులు గురుజు రాజేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు .ఎస్ .పి వెంకటేష్ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి. ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి. క్రిస్టియన్ నాయక్. జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి .కోశ అధ్యక్షులు పాండురంగారెడ్డి. జయశ్రీ .రాజు గౌడ్ .శశిధర్ రెడ్డి. కోసిగి సతీష్ కుమార్. తిరుపతిరెడ్డి త తదితరులు పాల్గొన్నారు

ఈవీఎంల పనితీరును కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - కందనూలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం)ల మొదటి దశ తనిఖీ ప్రక్రియను అత్యంత ప్రతిష్ట భద్రత మధ్య సోమవారం నుంచి నాగర్ కర్నూల్ ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న ఈవీఎంల పనితీరు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పరిశీలించారు. ఈసీఎల్‌ఈ కంపెనీ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 4325 ఎలక్ట్రానిక్ యంత్రాల పనితీరును పది రోజులపాటు పరిశీలించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత పకడ్బందీ బందోబస్తు మధ్య ఈవీఎంల మొదటి స్థాయి పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈవీఎం, వివి ప్యాడ్, బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ మిషన్లు పనితీరును పరిశీలించనున్నారు. జిల్లాకు అలాటైనా కంట్రోల్ యూనిట్లు 1707, బ్యాలెట్ యూనిట్లు 1330, వివి ప్యాడ్లు 1298



ఎలక్ట్రానిక్ యంత్రాల మొదటి స్థాయి పరిశీలన అనంతరం 1500 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను సిద్ధం చేసి ఈవీఎం గోదాంలో భద్రపరచ నున్నట్లు తెలిపారు.ఈవీఎంల గోదాములో కి ఇతరులు ప్రవేశించ కుండా పటిష్ట ఏర్పాట్లు చేయా లన్నారు. తనిఖీల్లో భాగంగా మాక్ పోలింగ్ నిర్వహించిన స్లిప్పులను అత్యంత జాగ్రత్తగా భద్రపర చాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మొదటి స్థాయి తనిఖీలను సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. సమర్థవంతమైన ఈవీఎం యంత్రాలను మాత్రమే అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఈసీఐఎల్ ఇంజనీరింగ్ అధికారులతో యంత్రాల పనితీరు పరిశీలించి వివరాలను సేకరించారు.ఈవీఎంల భద్రతను పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించే వీటిని మొదటి స్థాయి తనిఖీలను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ను సైతం భద్రతా సిబ్బంది తనిఖీ చేసి లోపలికి అనుమతిచ్చారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, ఎన్నికల విభాగం సూపరింటెంట్ జాకీర్ అలీ, ఈసీఎల్‌ఈ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈడియం నరేష్, కలెక్టర్ పిఏస్ ఖాజా, ఎలక్షన్స్ సిబ్బంది కరుణాకర్, సిసి గౌతమ్, కాంగ్రెస్, బిఆర్ఎస్, వైయస్సార్ పి తెలంగాణ, సిపిఎం పార్టీల ప్రతినిధులు రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత ఓ ప్రపంచ శక్తి : సెషన్ కోర్టు న్యాయమూర్తి

నవ తెలంగాణ - కందనూలు

యువత మత్తు పదార్థాలను వీడి భవిష్యత్తును సుందరవంతంగా తీర్చిదిద్దుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్ కోర్టు న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. సోమవారం పాలెం గ్రామంలోని వ్యవసాయ కళాశాల సభ మందిరంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, సరాపర వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో "మత్తు పదార్థాల వినియోగంలో జరిగే అనార్థాలపై యువతకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. రాజేష్ బాబు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి.సబితా, జిల్లా ఎస్పీ రామేశ్వర్ లతో కలిసి ప్రత్యక్షంగా హాజరై మొదటగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గీతాల తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సబిత , జిల్లా ఎస్పీ రామేశ్వర్ ,కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి సీనియర్ న్యాయవాదులు శ్యాం ప్రసాద్ రావు రామచందర్ మధుసూదన్ రావు కళాశాల విద్యార్థి విద్యార్థినులు కోర్టు సిబ్బంది కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు



పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

జిల్లాలోని పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద కార్పముల గ్రామంలో పేదల నుండి ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దరఖాస్తులు పెట్టించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గతంలో పేదల కోసం సేకరించిన భూములు తక్షణమే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అందులోనే రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల 50 వేలు కేటాయించి ఇంటి నిర్మాణం చేయించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దాదాపుగా 25 ఏళ్ల క్రితం కారుపాముల గ్రామంలో301, 302 సర్వే నెంబర్లలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీకై 19 ఎకరాలపైగా భూమి ప్రభుత్వం సేకరించిందని అందులో వివిధ నిర్మాణాలు పోగా మిగిలిన ఖాళీ



స్థలంలో కారుపాములలోని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆయన అన్నారు. అర్హులైన వారికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు, వితంతు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం దశరథం నాయక్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో త్వరలోనే గుడిసెల పోరాటానికి సిద్ధమవక తప్పదని సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి ఎస్. మల్లేష్ సోమవారం ప్రభుత్వానికి హెచ్చ రించారు. అచ్చంపేట మండలం, బ్రాహ్మణ పల్లి గ్రామంలో 1987లో ఎస్సీ, బీసీలకు సర్వే నెంబర్ 10 లో 121 గజాల స్థలాన్ని అప్పుడున్నటువంటి ప్రభుత్వము ఇళ్ల స్థలాల 40 మందికి పట్టాలు ఇచ్చినారని అన్నారు.పట్టా ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్న, అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన అధికారులు లబ్దిదారులకు స్పష్టమైన హామీని ఇవ్వడం లేదు.గ్రామపంచాయతీలో మాట్లాడుకోమని చెప్పగా, గ్రామ పంచాయతీ తీర్మానం చేసుకున్న తదుపరి తాసిల్దార్ దృష్టికి తీసుకుపోయిన కాని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయిన కాని ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. దీంతో విసుగెత్తిన బ్రాహ్మణపల్లి గ్రామస్తులకు అండగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుడిసెల పోరాటానికి సిద్ధమవుతున్నామని హెచ్చరిస్తూ, అధికారులు ఇప్పటికైనా స్పందించి ఎవరి స్థలాలు వాళ్లకు చూపించాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి హరీష్ నాయక్, గ్రామస్తులు లక్ష్మణ్, మంత్రియా, వార్డు మెంబర్ బాలు తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని దళిత జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో దళిత జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా ఎదగాలని,సమాజంలో అసమానతల నుండి సమానంగా ఉండటానికి ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రోత్సహిస్తున్నది దానిని దళిత జర్నలిస్టులు స్వాగతిస్తున్నామని, దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అందరితో పాటు కాకుండా జర్నలిస్టులకు ప్రత్యేకమైన సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి దాని నుండి రాష్ట్రంలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు ఎలాంటి షరతులు లేకుండా దళిత బంధు పథకాన్ని వర్తింపజేసే విధంగా ఒక జీవోను జారి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఆర్థికంగా లేకపోవడం వలన నాణ్యమైన వైద్యం అందక జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డునా పడుతున్నాయని,ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు చూసుకోవడానికి తప్ప పనికి రావడం లేదని,రాష్ట్రంలో ఉన్న అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఓ పి తో సహా ఉచిత వైద్యం చేయాలని ఆయన కోరారు.దళిత జర్నలిస్టులను ప్రభుత్వము ఆర్థికంగా ఎదగడానికి కనీస గౌరవ వేతనం ఇవ్వాలని,ఇండ్ల స్థలాలు ఇచ్చి అందులో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కే.సుదర్శన్ జిల్లా ఉపాధ్యక్షుడు అవుట వెంకటేష్, బంగారయ్య,మహేష్,పరుశురాం మిద్దె బంగారయ్య,రమేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం : కలెక్టర్

కందనూలు : మాదకద్రవ్యాల నిరోధకానికి అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ 'మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా' వ్యతిరేక దినోత్సవం సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక అవగాహన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, వార్డ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికుర్ రహిమాన్, స్వార్డ్ సభ్యులు నీలమ్మ, చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యులు, పాల్గొన్నారు.



తెలకపల్లి : యువత మత్తు పదార్థాలకు , మారక ద్రవ్యాలకు బానిస కాకూడదని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ పరివర్తన ద్వారా అందించిన పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ పరివర్తన అనే కార్యక్రమం ద్వారా యువత ఎటువంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదనే ఉద్దేశంతో చాలా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య తోపాటు ఎంపీడీవో భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఏపీఎం నిరంజన్, ఎంపీఓ వెంకట్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ సబ్ ఇంజనీర్ పార్థసారథి, ఐఈఆర్పి రాజవర్ధన్ రెడ్డి మరియు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



వంగూరు : మాదక ద్రవ్యాలను నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగ్యసాములై వాటికి దూరంగా ఉండాలని సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల గోడపత్రికలను తాసిల్దార్ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజు నాయక్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని వారు అన్నారు. ముఖ్యంగా యువత గుట్కా సిగరేటు నాటు సారా లిక్కర్ గంజాయి డ్రగ్స్ వంటి పదార్థాలకు బానిసలుగా మారి ఎంతోమంది జీవితాలను నాశనం చేసుకుంటున్న సందర్భాలు చాలా ఉన్నాయని వారు అన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి వివిధ గ్రామాల సర్పంచులు భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నారాయణ రావు కమలాకర్ రావు ఎమ్మార్వై సుధారాణి రెవెన్యూ ఇబ్బంది పాల్గొన్నారు.

కోడేరు :తహసిల్దార్ కార్యాలయంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ శోభారాణి,తహసిల్దార్ మల్లికార్జునరావుతో మారకద్రవ్యాల నిర్మూలన సంస్థ పోస్టల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మల్లికార్జున రావు మాట్లాడుతూ నేడు మత్తు పదార్థాలు తీసుకుంటున్న యూత్ బాధితుల్లో 25 సంవత్సరాలు లోపు వారే ఎక్కువగా ఉన్నారని, ఆల్కహాల్ సేవనం మానసిక స్థితిపై ప్రభావం చూపి బానిసలు అయ్యేలా చేస్తున్నదని అన్నారు.అందుకు ధూమపానం,పొగాకు,డ్రగ్స్ లాంటి పదార్థాలకు యువకులు దూరం ఉండాలని సూచించారు.

బల్మూరు : మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించేందుకు మాదకద్రవ్యాల నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ క్రిస్టియన్ నాయక్ మాట్లాడుతూ.. ఆధునిక సమాజ పోకడలు చెడు సహవాసం ప్రాచార్య సాంప్రదాయాలు సినిమా మరియు టీవీ మాధ్యమాల ద్వారా మన సమాజానికై చేరువై నేడు ముఖ్యంగా మన యువత సిగరెట్టు కళ్ళు సారా గుట్కా గంజాయి లాంటి ప్రాణాంతకమైన మత్తు పదార్థాలే కాక జీవితాన్ని ఛిద్రం చేసే డ్రగ్స్ లాంటి పదార్థాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మానసిక స్థితిపై ప్రభావం చూపి బానిసలయ్యేలా చేస్తుందని మరియు ధూమపానం ప్రాణాంతక క్యాన్సర్ కు దారితీస్తుందని అలాగే శరీరంలో ఒక్కో అవయం పాడవుతున్న చివరి వరకు దాని ప్రభావం బయటపడదు అని బాధ నిర్మూలన సంస్థ విడుదల చేసిన కరపత్రంలో పేర్కొన్నారు. మద్యం సేవించడం వలన ఎక్కడలేని శక్తి వచ్చినట్లు సాంఘిక ప్రేరణ కలుగుతుందని ఇది అనేక లోపాలకు దారి తీస్తుందని అన్నారు జిల్లా కేంద్రంలో ఇలాంటి వాటి భారినపడి బాధితులుగా మారిన వారికి వారికున్న చెడు అలవాట్ల నుండి విముక్తికై పొందేందుకు వారికి కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ పూర్తిగా ఎలాంటి రుగ్మతల నుండి బయటకు తీసుకువచ్చేందుకు వారిని సాధారణ జీవితం గడిపేలా మళ్ళీ ప్రయత్నించేందుకు మాదకద్రవ్యాల నిర్మూలన సంస్థ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ క్రిస్టియన్ నాయక్ ,నిర్మల భారతి ప్రజలు ఉన్నారు.



32 మహిళ గ్రామ సంఘాల ఆడిటింగ్

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం నందు 32 గ్రామ సంఘాలకు సంబంధించిన ఆడిటింగ్ 2022- 23 సంవత్సరానికి సంబంధించిన గ్రామ సంఘంలో జరిగిన లావాదేవీల యొక్క రికార్డ్సు పుస్తకాలను అశోక్ రెడ్డి అసోసియేషన్ ఆడిటర్ నాగర్ కర్నూల్ శేఖర్ రెడ్డి ,శివ లు సోమవారం ఆడిట్ చేసినట్లు డీపీఎం వెంకటేష్, ఏటీఎం నిరంజన్లు తెలిపారు ఈ ఆడిట్ ను అడిషనల్ డిఆర్డిఓ లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు ఈ సందర్భంగా 30 గ్రామ సంఘాలు ఆడిట్ చేయించడం జరిగిందని వారు తెలిపారు. గ్రామ సంఘాల పుస్తక నిర్వహణ, సమావేశ పుస్తకం,నగదు పుస్తకం,రసీదు పుస్తకం,సాధారణ పుస్తకం,లోన్ పుస్తకం, డిసిబి,ఆడిటర్ రిపోర్టు, గత సంవత్సరం. 2021 -22 జమల్ చెల్లింపులు పట్టిక వంటి పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం డిపిఎంలు వెంకటేష్ ఫైనాన్స్, శ్రీనివాసులు ఐబి, ఏపీఎం నిరంజన్, మండల మహిళా సమాఖ్య కార్యదర్శి అర్చన, కోశాధికారి అమృత, లలితమ్మ,అలివేల ,ప్రభావతి,గ్రామ సంఘం అధ్యక్షురాలు,సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డి శాసనమండలి సభ్యత్వం రద్దు చేయాలి...

నవ తెలంగాణ- కందనూలు

శాసనమండలి సభ్యత్వం రద్దు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల అహంకారంతో వెనుకబడిన ముదిరాజ్ కులస్తులను సోషల్ మీడియాకు సంబంధించిన రిపోర్టర్ ను బంధించి చిత్రహింసలు పెట్టి ముదిరాజ్ కులం పేరుతో అసభ్య పదాలతో తిడుతూ మళ్ళీ ఎవరితో చెప్పొద్దు బూతులు తిట్టాడని తెలిపారు. బాధ్యత గల హోదాలో ఉన్న కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులం పై శోచనీయమన్నారు. కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్లు అసభ్య పదజాలంతో మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. 24 గంటల లోపు ఈటెల రాజేందర్ కాళ్ళు మొక్కి మీడియా సమక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని. కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు, ముఖ్యమంత్రి కెసిఆర్ కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి తక్షణమే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖను ఆదేశించాలని డిమాండ్ చేశారు,బీసీలు అన్ని జిల్లా కేంద్రాల్లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయాలన్నారు.కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే నీ ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్. కొత్త శ్రీనివాసులు. నిరంజన్ యాదవ్. సుధాకర్ గౌడ్. గంగోజీ. చెన్నయ్య బాలయ్య ముదిరాజ్. రాము తదితరులు పాల్గొన్నారు.

27న చలో ఈఎన్ సి హైదరాబాద్

నవ తెలంగాణ- కందనూలు

మిషన్ భగీరథ పథకం కింద పనిచేస్తున్న వేలాది మంది కాంటాక్ట్ కార్మికులకు తక్షణమే కనీసం విధానాలు చెల్లించాలని ఈనెల 27న తేదీన ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని , తెలంగాణ మిషన్ భగీరథ కాంటాక్ట్ ఎంప్లాయిస్, అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ హెచ్చరించింది. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ప్రకటనలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులు 16 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించకుండా శ్రమ శక్తిని కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి తాగునీరు అందించేందుకు భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీన్ని అమలు చేసేందుకు పెద్ద కాంట్రాక్టర్లకు ప్రాజెక్టును అప్పగించారు. వారు కార్మికులకు వేతనాలు చెల్లించకుండా శ్రమ శక్తి దోపిడికి గురి చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. తక్షణమే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 27న చలో ఈఎన్సీని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి.

వంగూరు : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి ఆధ్వర్యంలో వంగూరు మండలంలోని దిండి చింతపల్లి గ్రామ ఉపాధి పనులు చేస్తున్న సందర్శించి వారితో మాట్లాడారు. గత మూడు నెలలు చేసిన పనులకు నేటికీ కూడా బిల్లు రావడం లేదని, రోజువారీగా చేస్తున్న పనికి 80 రూపాయలు మాత్రమే పడుతున్నాయని, మరియు ఎర్రటి ఎండలో పనులు చేస్తున్న మంచినీటి సౌకర్యం టెంట్లు మందుల కిట్టు పనిముట్లు సప్లై చేయకుండా అధికారులు మాతో పనులు చేస్తున్నారని వారు తెలిపారు. 200 రోజులు పని దినాలు మరియు ఒకరికి 600 పడే విధంగా చూడాలని కోరారు. మూడు నాలుగు కిలోమీటర్ల దూరం రోజు నడిచి వెళ్లాలంటే ఇబ్బంది అవుతుందని అన్నారు. అధికారులు ఉపాధి కూలీలపై చవితి తల్లి ప్రేమను చూపిస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యవసర సరుకుల ధరలు పెరగటం మేము చేస్తున్న శ్రమకు ధర మాత్రం పెరగటం లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోజు ప్రారంభం కూలి పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదవశాత్తు వడదెబ్బ పని ప్రదేశంలో మరణించిన బీమా సౌకర్యం 10 లక్షలు కుటుంబానికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జగన్ లక్ష్మయ్య పర్వతాలు వెంకటయ్య ఎల్లమ్మ సత్యమ్మ బాలింగమ్మ వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

' జగదీశ్వరరావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఊకుమ్మడిగా రాజీనామాలు చేస్తాం '

పెద్దకొత్తపల్లి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకి ఊకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జగదీశ్వరరావు గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బయ్యపు రాజు రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పెరమాళ్ళపల్లి సర్పంచ్ మానస విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతు టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావుకు కొల్లాపూర్ కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తే బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి ఊకుమ్మడిగా రాజీనామా చేస్తామని ఆయన అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి జగదీశ్వరరావు అండదండలతో ఎమ్మెల్యేగా గెలిచిన హర్షవర్ధన్ రెడ్డి మూడు నెలలకే డబ్బుల కోసం అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి టిఆర్ఎస్ లో చేరాడని అటువంటి సమయంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి నేనున్నానని అందరినీ ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన అభివృద్ధి చేసుకుంటూ పోయిన వ్యక్తి జగదీశ్వర్ రావు అని ఆయన అన్నారు. అంతేకాక కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు 50 వేల సభ్యత్వాలు చేయించిన ఘనత ఆయనకే ఉందని, కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు యువగర్జనను సక్సెస్ చేశారని అలాగే మన ఊరు మన ఊరు బహిరంగ సభ కొల్లాపూర్ లోని వేస్తే టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వస్తే లక్షల మందిని జమకూర్చి బహిరంగ సభను విజయవంతం చేశారని, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క యాత్రను విజయవంతం చేశారని, భారత్ జూడో యాత్రను కూడా జయప్రదం చేయడంలో కీలకపాత్ర పోషించారని పార్టీ కోసం ఇంత కష్టపడ్డ జగదీశ్వరరావుకు తప్ప వేరే వారికి టికెట్ ఇస్తే సహించేది లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి ఎవరు వచ్చినా జగదీశ్వరరావు కిందే పని చేయాలని, తర్వాత ఏమైనా ఉంటే అధిష్టానం వేరే వారికి ఇవ్వాలన్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన టిపిసిసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలన్నారు. .ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు బాలపీరు ,పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల పల్లి గ్రామ సర్పంచ్ బయ్యపు విష్ణువర్ధన్ రెడ్డి , పెద్దకొత్తపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్ ,దేదీనేని పల్లి గ్రామ సర్పంచ్ కొండల్ రావు ,ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల కురుమయ్య ,గ్రామ ఎంపీటీసీ తలారి ఖాజా , చిన్న కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, రామస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంసాన్పల్లి రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో సర్వే నెంబరు 229న గల1,024 ఎకరాల భూమిలో కాస్తు చేస్తున్న రైతులకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయం ను సోమవారం ముట్టడించారు. గంటపాటు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసిన అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు100 సంవత్సరాల పైబడి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇట్టి భూములను చదును చేసి బోర్లు వేసుకొని బ్రతుకుచున్నారు. భూములలో రైతులు ఇండ్లు నిర్మాణం చేసుకొని నివసిస్తున్నారు. పట్టాలు ఇవ్వకపోవడంతో రైతులకు బ్యాంకు రుణాలు గాని పంట నష్టపరిహారం గాని రైతుబంధు,రైతు భీమా ఏది వర్తించడం లేదన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి పాస్ పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వకపోతే రానున్న కాలంలో పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ,మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్,బొగ్గుల నర్సిములు, భాస్కర్, శ్రీనివాస్,మల్లేష్, కిష్టప్ప,పార్వతమ్మ పాల్గొన్నారు.



18 ఏళ్లు పైబడిన వారికీ ఓటుహక్కు కల్పించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ - గద్వాల

18 సంవత్సరాలు పైబడిన వారికీ ఓటుహక్కు కల్పించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఐడీఓసీ కాన్ఫరెన్స్ సమావేశ హాల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో ఓటర్ జాబితా, ఇంటింటి సర్వే తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరిని ఫారంబి 6 ద్వారా నమోదు చేయాలన్నారు. ఎవరైనా ఓటరు మరణిస్తే అట్టి వ్యక్తికి సంబంధించిన మరణ ధృవీకరణ సర్టిఫికెట్ ఆధారంగా పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు.. ఇంకా ఓటరుగా నమోదు చేసుకొని వారు ఉంటే వెంటనే వారిని ఓటర్‌గా నమోదు చేయాలన్నారు. ఇంటింటి సర్వే పూర్తి చేసి జాబితా నుంచి తొలగించిన వారి జాబితాను వెరిఫై చేయాలనీ, పోలింగ్ స్టేషన్ ల వారీగా 2 శాతం కంటే ఎక్కువ డిలిట్ అయిన వారి జాబితా ఈఆర్ ఓ లు పర్సనల్గా చెక్ చేయాలనీ ఆదేశించారు. జూలై 13 నాటికీ ఇంటింటి సర్వే పూర్తి చేసి జాబితా ఇవ్వాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో డూప్లికేట్ ఓటరు ఉండడానికి వీలు లేదని పేర్కొన్నారు. బీఎల్ ఓ పరిదిలో ఉన్న ఓటర్ల అందరికి నో డూప్లికేట్ సర్టిఫికేట్ ఇవ్వాలని, ఏ పోలింగ్ స్టేషన్లో అయినా డబల్ ఓటరుగా నమోదు ఉండకూడదని తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ,జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, అందరి ఓటరు లిస్టు చెక్ చేసుకోవాలని అన్నారు. వికలాంగులకు వారి సదరం సర్టిఫికెట్ ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు.జులై 1 న శనివారం గ్రూప్ 4 పరీక్షలు జరుగుతున్నందున పరీక్షా కేంద్రాలను తాహసీల్దారులు ముందే పరిశీలించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణిపై మాట్లాడుతూ తాహసీల్దార్ కార్యాలయాలలోని ఫైల్స్ అన్ని కూడా ఈ ఆఫీసు ద్వారానే ఫైల్స్ సంబంధిత సెక్షన్‌లకు పంపాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో రాములు, తాహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల : ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు, తాహసీల్దార్‌లను ఆదేశించారు. సోమవారం ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 230 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పింఛన్‌కు సంబంధించి 12 దరఖాస్తులు , భూ సమస్యల పై 183 దరఖాస్తులు , భూ సర్వే కు సంబంధించి దరఖాస్తులు , ఇతర సమస్యలపై 35 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తాహసీల్దార్ లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డిఓ రాములు , ఏ ఓ యాదగిరి , తహశిల్దార్లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపేట టౌన్ : జులై 1 శనివారం జరిగే గ్రూప్ 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్లో తాసిల్దారులతో మాట్లాడుతూ జులై 1న ప్రారంభమయ్యే గ్రూప్ 4 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి కాపీ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులను పూర్తిగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి వదలాలని ఎలాంటి సెల్ఫోన్లు ఇతర పరికరాలు తీసుకురారాదని తెలిపారు.ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ సుపెర్డేంట్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గోవా మద్యం పట్టివేత



నవ తెలంగాణ- కృష్ణ

కృష్ణ మండలంలోని కృష్ణ చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం బాటిలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా 167 జాతీయ రహదారిపై రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కృష్ణా మండల సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా గోవా మద్యం గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల మద్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారని సమాచారంతో వాహనాలు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న 20 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ చెక్ పోస్ట్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ గణపతి రెడ్డి, సిబ్బంది యాదగిరి, మల్లన్న గౌడ్, నరసింహా రుక్యా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పిర్యాదు పట్ల స్పందిస్తాం : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రీవెన్స్ డే ద్వారా వచ్చే ప్రతి పిర్యాదు పై స్పందించి బాధితులకు న్యాయం అందించే విధంగా పని చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ కె. సృజన తెలిపారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పిర్యాదు దారుల నుండి 15 అర్జీలు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ గారు తెలిపారు. సోమవారం భూ వివాదాలకు సంబందించి 05 పిర్యాదులు, గొడవలకు సంబందించి 03పిర్యాదులు, ప్లాట్ ఆక్రమణకు సంభందించి -01. ప్రాపర్టీ లాస్ కు సంబందించి -01. ఇతర అంశాలకు సంబంధించి 05 పిర్యాదులు వచ్చినట్లు తెలిపారు

పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ఊట్కూర్ : మండలంలోని ఓబ్లాపూర్ గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో నీటి సమస్య, నూతన సీసీరోడ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శి , వార్డు సభ్యులు, అమీన్పూర్ బీఆర్ ఎస్ నాయకులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ- పెబ్బేరు

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కస్తూర్బా గాంధీ బాలికలకు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికలకు యూనిఫార్మ్, పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేద కుటుంబాల నుంచి వచ్చారు.. మంచిగా చదువుకొని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పాఠశాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్ర స్వామి, కౌన్సిలర్ గోపిబాబు, ఎంఈఓ జయరాములు, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, సాయినాథ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - పెద్దమందడి

మద్దిగట్ల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త వాకిటి కురుమన్న భార్య వాకిటి కాశమ్మ గత మూడు రోజుల కిందట మృతి చెందింది. ఈ సమాచారాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.5000లను గ్రామ నాయకుల ద్వారా ఆ కుటుంబానికి సోమవారం అందజేశారు. బాధిత కుటుంబాన్ని గ్రామ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీఎంపీటీసీ కే. సత్య రెడ్డి, పుట్టమని కృష్ణయ్య,నత్తి చంద్రయ్య, బీ. రాములు గౌడ్, పుట్టమని సురేష్, మిద్దె నాగన్న, ఎం.బస్వరాజు, చాపల శాంతి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు పంతుల శివారెడ్డి, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల పరిశీలన

నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని సంగినేని పల్లి గ్రామంలో ఓసి కాలనీలోనీ డ్రైనేజీల్లోని మురికి నీరు ఊర చెరువు దగ్గర ఇంకిపోయేందుకు కమ్యూనిటీ సోఫిట్స్ పనులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇట్టి పనులను సోమవారం సర్పంచ్ మౌలాలీతోపాటు పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, జిల్లా అధ్యక్షుడు మోహన్, మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు గాలికి వదిలి తెలంగాణ దశాబ్ద ఉత్సాహాల్లో పాల్గొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా విద్యాసంస్థలను ఏమాత్రం పట్టించుకోకుండా ఉన్నారు. విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. కార్పొరేట్ ,ప్రైవేట్ ఫీజుల నియంత్రణ కోసం ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి. అధిక ఫీజులు అరికట్టాలి. ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న అన్ని మీడియంల వారికి పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయి లో పంపిణీ చేయాలి.తక్షణమే ప్రతి విద్యార్థికి రెండు జతుల యూనిఫాములను అందించాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్స్, లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో స్వీచ్ఛ కార్మికులను నియమించాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. మన ఊరు- మన బస్తీ - మన బడి పథకం అన్ని పాఠశాలలో వర్తింపజేసీ ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కళాశాల వసతి గృహంలో ఆన్లైన్ పద్ధతిలో ప్రవేశాలు చేపట్టే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్స్ గురుకుల యూనివర్సిటీ విద్యార్థులకు మెస్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచాలని అన్నారు.గురుకుల సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని,కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, టెక్నో ఒలంపియడ్ లాంటి తోక పేర్లతో నడుస్తున్న ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థి చట్టం 2009 ప్రకారం పేద విద్యార్థులకు 25శాతం ఉచిత సీట్లు ఇవ్వాలని ,గుర్తింపు లేకుండా, ఫైర్ సేఫ్టీ, శానిటేషన్, నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా, అక్షరాలతో, వ్యాపారం చేస్తూ టై,బెల్టు,పుస్తకాలు యూనిఫామ్, అమ్ముతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని గుర్తింపు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాశి, జిల్లా సహా కార్యదర్శి రవి కిరణ్, జిల్లా నాయకులు ప్రవీణ్ శశికిరణ్, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నాచేశారు. అనంతరం జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ బత్తలయ్యా , నాయకులు రాజా క్ కె నవీన్ అశోక్ సుమన్ రాజు చందు రాఘవేంద్ర వినోద్ జాషువా తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి: కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ పట్ల ఆకర్షితులు కావద్దని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకుని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్నపిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని, దీనివల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు. ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకం పై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలోమంచి, చెడు తెలిసేందుకు తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలకు తెలుగులోనే శతకాలు, పద్యాలు చెబుతూ వాటి భావం వివరించాలని, భాస్కర, వేమన, సుమతి శతకాల వలన పిల్లలలో మంచి పరివర్తన, ఆలోచనా విధానం వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణ, డ్రగ్స్ నివారణ కోసం రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ వేణుగోపాల్,డీఎస్పీ సత్యనారాయణ,సిఐ రవిబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువశక్తిని మేలుకొలిపేందుకే ఆన్లైన్ క్విజ్ పోటీలు

నవ తెలంగాణ- గట్టు

మీడియా సమావేశం లో కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యుడు తుమలపల్లి భీమేష్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు యువశక్తిని మేలుకొలిపే విధంగా నిర్వహిస్తున్న ఆన్లైన్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, దాని పై మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యుడు తుమలపల్లి భీమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే విద్యార్థుల యువజనుల కార్మికుల కర్షకుల పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని అన్నారు. యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో ఆసక్తి కలిగిన విద్యార్థులు యువత పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు

.హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పూర్తిగా తెలంగాణ యువశక్తిని మేలుకోల్పే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు మీడియాతో తెలిపారు.. ఆసక్తి ఉన్న విద్యార్థులు మరియు యువత జూలై 1 తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొనేందుకు ఈ క్రింది వెబ్సైట్లో నమోదు చేసుకోండి %https://rajivgandhiyouthquiz.com REFERENCE CODE:489శాతం అనంతరం,పలు గ్రామాల్లో యువకులను కలిసి యూత్ డిక్లరేషన్ పై వివరించి, వారిని వెబ్సైట్లో జాయిన్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, వీరేశ్,రాజు,మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ఫిర్యాదులు కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి

నారాయణపేట టౌన్ : ఎస్పీఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిసిఆర్బి డిఎస్పి వెంకటేశ్వరరావు నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి 6 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. బాధితుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు.భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు సూచించారు. పోలీస్ స్టేషన్లో ఏటువంటి ఫిర్యాదులు అయినా పెండింగ్లో ఉంటే పెండింగ్ కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పోలీసు అధికారులు బాధితులకు ప్రత్యక్షంగా లేదా ఫోన్ ద్వారా తెలుపి పిటిషన్ కు సంబంధించి ఫీడ్ బ్యాక్ ను తెలుపుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బాదితులను కుటుంబ సభ్యులను పరామర్శ

నవతెంగాణ -మల్దకల్

మండల పరిధిలోని మల్లెందొడ్డి గ్రామంలో గొర్రెల కాపరి ఆదివారం పిడుగు పాటు కు గురై మృతి చెందిన నాగరాజు కుటుంబ సభ్యులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య పరామర్శించారు.. ఉరుము పడి మృతిచెందిన నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన గొంగళ్ళ రంజిత్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మన్న ఆలూరు వెంకట్రాములు, అశన్న,వెంకటేష్, స్వాములు, రాములు పాల్గొన్నారు.

బీసీ రుణాలకు 985 దరఖాస్తులు

కోడేరు : కోడేరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బీసీ రుణాలకు మండల స్థాయిలో 985 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శ్రవణ్ కుమార్ తెలిపారు వీరిలో వికలాంగులకు ఒంటరి మహిళకు అధిక బీద కుటుంబాలకు కుల వృత్తి చేసుకునేవారు అర్హులు అవుతారని ఒక ఇంటిలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని ఎవరైనా బ్యాంకు లోన్ తీసుకున్న వారికి బీసీ రుణం వర్తించదని అలాగే 18 సం:ల నుండి 55 సం:లు లోపు ఉన్నవారికి ఈ స్కీము వర్తిస్తుందని అన్నారు

అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ భవనంలో ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని. కుంభం మల్లేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ జిల్లా కన్వీనర్ రవీందర్ గౌడ్ యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్యజిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ ఉపాధ్యక్షులు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికీ జైలు శిక్ష

జోగులాంబ గద్వాల : అక్రమంగా పొలం లోకి ప్రవేశించి పంటను నాశనం చేసిన కేసులో ఇద్దరు నిందితులకు రెండు నెలల పాటు జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 500/- రూపాయల జరిమానాలి. ఉద్యేశపూర్వకంగ ఇతరుల పొలం లోకి ప్రవేశించి పంట పొలం ను నాశనం చేసిన కేసులో ఇద్దరు నిందితులకు రెండు నెలల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 500/- రూపాయల జరిమానా విధిస్తూ లిగౌరవ అడిషనల్ కోర్టు జడ్జి గద్వాల్ శ్రీ డి. ఉదయ్ నాయక్ ఈ రోజు తీర్పును వెల్లడించారు. కేసు యొక్క వివరాలు : వివరాలు: తేది:31.08.2017 ఇంతియాజ్ , హుస్సేన్ మియ్య అనంతపురం గ్రామం గద్వాల్ మండలము అను అతను పోలీస్ స్టేషన్ కు వచ్చి ధరూర్ మండలం చింతరేవుల గ్రామ శివారులో తన పేరున పట్టా అయి ఉన్న సర్వే నెం 586లో 2 ఎకరాల 19 గుంటలు మరియు సర్వే నెం 587 లో 5ఎకరాల 15 గుంటల భూమిలో రెండు నెలల క్రితం ఆముదం పంట వేయగా అట్టి పంటను నిన్న అనగా తేది 30.08.2017 నాడు అందాజ ఉదయము 11:00 గంటల సమయంలో బోయ కావలి ఆంజనేయులు %ం/శీ% కావలి దుబ్బన్న %క్శ/శీ% చింత రేవుల గ్రామం, వృత్తి, మన్నాపురం, అను వ్యక్తికి చెందిన ట్రాక్టర్ తో చింత రేవుల గ్రామానికీ చెందిన ఈడిగా తిరుపతన్న గౌడ్ బాలన్న అనే వ్యక్తి తమ యొక్క ఆముదపు పంటను చెడిపి వేశాడని, ఇట్టి పొలం కు సంబందించిన కోర్ట్ కేసు తనకు అనుకూలంగా వచ్చినదని కావున తన పంట పొలం ను నాశనం చేసిన పై ఇద్దరు వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు ఇవ్వగా అతని పిర్యాదు మేరకు ధరూర్ పోలీస్ లు క్రైమ్ 191/2017 బ/ం 447,427తీ/ష 34సెక్షన్ గా కేసు నమోదు చేశారు. అనంతరము విచారణ చేపట్టిన అప్పటి ధరూర్ ఎస్సై మురళీ గౌడ్ పిర్యాది పంట పొలం ను నాశనం చేసినట్లు విచారణలో నేరం రుజువు కావడంతో నేరస్తులను అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. జిల్లా లిఎస్పీ శ్రీమతి కె. సృజనలి గారి ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో లిగద్వాల్ డి. ఎస్పి శ్రీ ఎన్. సి హెచ్ రంగ స్వామి, గద్వాల్ సి. ఐ చంద్ర శేఖర్ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. నేరస్తులకు జైలు శిక్ష పడడానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రెచల్ సంజన జాషువా , కోర్టు కానిస్టేబుళ్ల గజేంద్ర, స్వామి రాజులు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కసు ఇన్వెస్టిగేషన్ అధికారి అప్పటి ధరూర్ ఎస్సై మురళీ గౌడ్‌ని, ప్రస్తుత ఎస్సై శేఖర్ రెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేచల్ సంజన జాషువాని, కోర్టు లైజనింగ్ అధికారి రషీద్‌ని,కోర్టు కానిస్టేబుళ్లు గజేంద్ర , స్వామి రాజు గార్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

బస్సు, ఆటో ఢీ.. ఐదుగురికి గాయాలు

ఆత్మకూరు:ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణాపురం గ్రామానికి చెందినవారు సోమవారం ఆత్మకూరు నుంచి బాలకృష్ణపూర్ సందర్భంలో మార్గమధ్యంలో వనపర్తి డిపోకు చెందిన ఏపీ 22922892 నెంబర్ గల బస్సు వేగంగా ఆటో వెనుక వైపు నుంచి వచ్చి ఢీకొట్టినట్లు ఆటో డ్రైవర్ సోముల నాయక్ తెలిపారు. బస్సు డ్రైవర్ శ్రీనివాసులుగా గుర్తించారు. అయితే ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఆటో వెనుక భాగంలో కూర్చున్న వారికి తీవ్ర గాయాలు కావడంతో వెంబడే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి ఇద్దరికీ మెరుగైన వైద్య కోసం జిల్లా కేంద్రాలకు తరలించారు. బస్సు, ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పఠనోత్సవం

వీపనగండ్ల : విద్యాశాఖ ఆదేశాల మేరకు.. ఎస్సీఈఆర్టీ ఆదేశాల మేరకు.. జూన్ 26 , నుంచి 31 జులై వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు పఠణోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు ధారాళంగా చదవడం ఒక అలవాటుగా చేసుకోవడం స్వతంత్రంగా పాఠ కులుగా ఎదగడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. పాఠశాల స్థాయిలో ఉపాధ్యా యులందరూ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.అదేవిధంగా ఉపాధ్యా యులు పర్యవేక్షణ చేయాలన్నారు ప్రతిరోజు పుస్తక పఠనం కోసం ఒక పిరియడ్ లైబ్రరీ నీ కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగూరు గంగిరెడ్డి వారు స్వయంగా రచించిన వంగూరు వారి వాచకం మినీ కవిత సంపుటిని ఐదు పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి బహుకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ రెడ్డి ఉపాధ్యాయుల కృష్ణ నాయక్, మహేష్ బాలు, సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వేగ నియంత్రణ కోసం బారికెడ్ల ఏర్పాటు

నారాయణపేట టౌన్ : వేగ నియంత్రణ కోసం బారికెడ్ల ఏర్పాటు చేశామని సిఐ రవిబాబు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ద్వారక స్కూల్ ముందర ఉన్న ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు,వాహనాల వేగాన్ని నియంత్రించడానికి విద్యార్థుల రాకపోకలని దృష్టిలో ఉంచుకొని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ద్వారక స్కూల్ యజమాన్యం బారికెడ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ రవిబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగినందున పోలీసులు అవగాహన కల్పించామని తెలిపారు. స్కూల్ యాజమాన్యం బ్యారికెడ్స్ ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు,రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు. బ్యారికెడ్స్ ఏర్పాటుకు సహకరించిన స్కూల్ ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్ ను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, స్కూల్ టీచర్లు అశోక్, లక్ష్మీకాంత్, ధర్మేంద్ర మొదలగువారు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల ఏర్పాటు

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

గోవుల అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీగా చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు ఎస్పీఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లాలో గోవుల అక్రమ రవాణా,గోవుల వదను నియంత్రించడానికి కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి గోవుల అక్రమంగా రవాణా నియంత్రించడానికి జిల్లా పరిధిలో 3 బార్డర్ చెక్ పోస్టులు నారాయణపేటలో ఏర్రగుట్ట దగ్గర, దామరద గిద్ద మండలం కాన్ కుర్తి దగ్గర చెక్ పోస్ట్, మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నల్ల గట్టు మారమ్మ చౌరస్తా దగ్గర చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.